తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
3 ఏప్రిల్ 2026
పేజీలు - 8

# పేదల జీవితాలలో కాంతి వెలుగులు



- మహిళా సాధికారతకు చిహ్నం మహిళా సమాఖ్య భవనం
- ఐక్యత ప్రతిరూపంగా మహిళా సంఘాలు
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి
- వ్యాపారాలు చేసే మహిళలకు వడ్డీ లేని రుణాల మంజూరు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి
- కుటుంబాన్ని పోషించే స్థాయికి మహిళలు ఎదగాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు బ్యూరో,ఏప్రిల్02(జనం సాక్షి):** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పేదల జీవితాలలో వెలుగు కాంతులు వేళ్లు విరుస్తున్నాయని, మహిళా సాధికారతకు సమాఖ్య భవనాలు చిహ్నంగా ఉంటాయని, రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఐక్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పివి కన్వెన్షన్ హాలు లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు అయ్యారు.రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ప్రసంగాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వినిపించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు వెల్లి విరుస్తున్నాయని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సాధించిన విజయాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇల్లు,వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని 4 లక్షల 70 వేల మహిళా సంఘాల వారికి వడ్డీ లేని రుణాలను అందించి వివిధ వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని,వ్యాపారంలో భాగస్వాములైన మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర సందర్భంగా 560 మంది మహిళలకు 6 వందల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు అందించగా పక్షం రోజులలోనే మూడు కోట్ల 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్జించారని తెలిపారు. ప్రస్తుత కాలంలో కల్తీ పాలు అమ్మకాలు జరుగుతున్న ఈ సందర్భంలో స్వచ్ఛమైన పాలు అందే విధంగా రానున్న రోజులలో మహిళా సంఘాల వారికి గేదెలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, సేకరించిన పాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సద్వినియోగం చేసుకుంటుందని అన్నారు.

ప్రభుత్వం నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్న పిల్లల కోసం 'తొలి ముద్ద' అనే పేరుతో అల్పాహార పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనుంది తెలిపారు. గతంలో మహిళల సంఘాల సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవాలంటే సరైన చోటు ఉండేది కాదని, మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా మహిళా సంఘాలకు భవనాలు నిర్మించడం జరుగుతుందని,నిర్మించే భవనం కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, గ్రామాలలోని వేలమంది మహిళల ఆర్థిక ఎదుగుదలకు, చర్చలకు వేదికగా నిలుస్తుందని రాబోయే కొద్ది నెలల్లోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, మీ అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.పొదుపు సంఘాల మహిళలందరూ భవనాలలో ఆర్థిక లావాదేవీల గురించి చర్చించుకుంటూ మరిన్ని నూతన వ్యాపార యూనిట్లను ప్రారంభించడానికి ముందుకు రావాలని సూచించారు.మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా,పొదుపు సంఘాల మిగతా 10లో..



# కార్మికుల కృషితోనే బొగ్గు ఉత్పత్తిలో విజయం

- ఏఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి ప్రశంసలు
- కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసిన వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

**మల్హర్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** కార్మికుల అంకిత భావం సమిష్టి కృషితోనే బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరినట్లు ఏఎమ్మార్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ రెడ్డి కార్మికులను ప్రశంసిస్తూ గురువారం ఒక కరపత్రం ద్వారా ప్రకటన విడుదల చేశారు. రక్షణ సూత్రాలు పాటిస్తూ కార్మికులు సాధించిన విజయం పట్ల తాడిచెర్ల ఓసిపి మైన్ ఆవరణలో కార్మికులకు ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్వీట్లు పంపిణీ చేశారు. ఏఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి తన సందేశంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ కార్మికులు సాధించిన ఈ విజయం సంస్థకు ఎంతో ప్రతిష్టాత్మకమైన విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్రమూర్తి కార్మికులు పాల్గొన్నారు.



# చైర్మెన్ ఎన్నిక సజావుగా జరిగేనా?

- ఇప్పటికే రెండు సార్లు వాయిదా
- క్యాతనపల్లిలో 4వ తేదీన ఎన్నికకు నోటిఫికేషన్

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 02(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని చోట్ల చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నిక జరిగినప్పటికీ క్యాతనపల్లి, ఖానాపూర్, ఇబ్రహీంపట్నంలో వివిధ కారణాల వల్ల ఎన్నిక వాయిదా పడ్డ విషయం తెలిసిందే. ఖానాపూర్, ఇబ్రహీంపట్నం లో వాయిదాకు కారణం పక్కనపెడితే క్యాతనపల్లిలో మాత్రం వినూత్న పరిణామాలు చోటు చేసుకున్నాయి. జరిగిన పరిణామాలను చూస్తుంటే నాల్గవ తేదీన జరిగే ఎన్నిక సజావుగా జరిగేనా అనే సందేహాలు వెలువడుతున్నాయి.

మున్సిపల్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ క్యాతనపల్లిలో సిపిఐతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే బరిలోకి దిగింది. బిఆర్ఎస్ సిపిఐ పొత్తుతో ఎన్నికల్లో నిలవగా ఫిబ్రవరి 13 వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 7, ఇండిపెంటెండ్ మిగతా 10లో..

# ఓ సారూ.. సమస్య పరిష్కరించరూ?



- సంవత్సరాలు గడిచిన మా గతి ఇంతేనా?
- గతంలో రెండు మూడు సార్లు ఇచ్చిన అప్లికేషన్లు పక్కకే..?
- పట్టించుకోని విద్యుత్ శాఖ ఏఈ మహేష్

లక్ష్మణ చందా, ఏప్రిల్ 2, (జనం సాక్షి)

మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన పుట్టి రతన్, పుట్టి చిన్నయ్య వారి పొలం వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగలు పట్టించుకోండి అని రెండు మూడు సార్లు మండల విద్యుత్ శాఖ అధికారి మహేష్ కి అప్లికేషన్లు ఇచ్చిన పట్టించుకునే పాపనా పోలేదు. వారి పొలంలో ట్రాక్టర్ కేజ్విల్, హార్వెస్టింగ్ సమయంలో చాలా ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉన్నట్టు గతంలోనే తెలిపారు. కానీ ఇంతవరకు అధికారులు కదలడం లేదు. గతంలో ఇక్కడ ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఒక గేదె చనిపోయిన కూడా ఇప్పటివరకు స్పందన లేకపోవడం విశేషం. ఇప్పటికైనా స్పందించి రైతులు ఆ విద్యుత్ తీగలను సరి చేయాలని కోరుతున్నారు.

**ప్రమాదకరంగా ఉన్నాయి : పుట్టి వినయ్, రాచాపూర్ రైతు**

గతంలో రెండు మూడు సార్లు అప్లికేషన్లు ఈ విద్యుత్ తీగల గురించి ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్న ట్రాన్స్ఫార్మర్ బదిలీ నిమిత్తం ఇక్కడ రోడ్డుకి దగ్గరగా పెట్టమని చెప్పిన కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ రైతులకు, పశువులకు ప్రమాదకరంగా ఉన్నాయి.



**చర్యలు తీసుకోండి : పుట్టి రతన్, రాచాపూర్ రైతు**

మేము తరచుగా పంట పొలాల్లోకి ప్రతిరోజు వెళుతూ ఉంటాము. ప్రమాదవషాత్తు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. మా సొంత డబ్బులతోనే కంబ వేసుకొని దానికి ట్రాన్స్ఫార్మర్ ఫిట్ చేయమని అడిగినా కూడా ఇంతవరకు పట్టించుకునే నాథుడే లేదు. పాత ట్రాన్స్ఫార్మర్ ఉన్న దగ్గర షార్ట్ సర్క్యూట్ జరుగుతుంది. గతంలో కూడా ఒక గేదె చనిపోయి అధికారుల దృష్టికి కూడా వెళ్లడం జరిగింది. ఇంతవరకు ఎవరి స్పందన లేదు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోగలరు.



# అర్హులైన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**కాళేశ్వరం , ఏప్రిల్ 03 , ( జనం సాక్షి ).** ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామపంచాయతీ లో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు మరియు ప్రజలకు వివరించడం జరిగినది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికే ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు .ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్ సుధీర్ కుమార్ , వార్డు సభ్యులు రహీమా బేగం, విజయ లక్ష్మి, కవిత, లక్ష్మీ, రాజ శేఖర్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఏ ఎన్ ఎం రాజమణి, లైన్ ఇన్స్పెక్టర్ సదా నందం, ఏఈఓ రాంబాబు , అంగన్వాడి టీచర్లు జ్యోతి ,రాణి, రమ,దీ జ్యోతి, బ్యాంక్ సి ఎఫ్ ఎల్ నాగ రాజు , అధికారులు , ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఊరు రా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

## గ్రామ సభలో పాల్గొన్న హనుమకొండ జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 2( జనం సాక్షి)** :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో హనువ ుకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి. పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ లావణ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో సుమనవాణి, ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపేడు గ్రామంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవ వేడుకలు




**టేకుమట్ల మార్చి 31 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో సర్పంచ్ ఇసంపల్లి హారిక ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు విశేషాలు ఆర్ఐ సంతోష్ గ్రామంలోని ప్రజలందరికీ, ముఖ్యంగా బలహీన వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. సామాజిక సమానత్వం: అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపాలని, అందరూ సమానత్వంతో మెదలాలని ఈ సందర్భంగాలి పిలుపునిచ్చారుప్రభుత్వ పథకాలు: షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల ఎస్ సి , ఎస్ టీ సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి గ్రామస్తులకు వివరించడం జరిగిందిబాధ్యత: పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తురెగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ ఇసంపల్లి హారిక పేర్కొన్నారులి.తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామాల్లో సామాజిక చైతన్యం కోసం ప్రతి నెల 30వ తేదీన (కొన్ని సందర్భాల్లో 28 లేదా 29 తేదీల్లో) అధికారుల సమక్షంలో ఇటువంటి పౌరహక్కుల దినోత్సవ సభలు నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తోందని ప్రజలకు ఆర్ఐ సంతోష్ తెలిపారు..ఈ కార్యక్రమంలోలి గ్రామ కార్యదర్శి సాయి చరణ్ ఉపసర్పంచ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి పోశాలు మాజీ సర్పంచ్ కోలిపాక రాజయ్య మాజీ సర్పంచ్ నరసయ్య మరియు రికార్డ్ అసిస్టెంట్ పృధ్వి రాజు జిపిఓ పరమేశ్వర్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య దుగ్యాల రమేష్ కొత్తపల్లి రాములు గ్రామ సిబ్బంది గ్రామ ప్రజలు ఎస్సీ ఎస్టీ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు ..

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**నర్సంపేట, ఏప్రిల్ 02:( జనం సాక్షి)**తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్. గురువారం తెలిపారు వారు మాట్లాడుతూ. 'ప్రగతి ప్రణాళిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా 26వ వార్డులో మున్సిపల్ అధికారులు వార్డు సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్, స్థానిక ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని, వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిం చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం క్షేత్రస్థాయిలో ఉన్న పేద ప్రజలకు అందాలనేదే మా లక్ష్యం. వార్డు అభివృద్ధి పనులు నిరంతరం విడతల వారీగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆసరా పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులం దరికీ చేరవేసేలా పూర్తిస్థాయిలో సహకరిస్తాం," అని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. భాస్కర్, వార్డ్ ఆఫీసర్ ఎ. స్వామి, ఆనంద్, ఆర్.పి. అనురాధ, వార్డు ప్రముఖులు నాడెం సాంబయ్య, గుండెబో యిన శివ, కోటి దోనాల రవి, , అడుప రాంబాబు, నీరటి రంజిత్, నాడెం రామకృష్ణ, మార్త శంకర్, మార్త సాంబయ్య, మనగాని సాంబయ్య, కాంతల జనార్దన్ రెడ్డి, నాసం వీరస్వామి, దోమ నిర్మల, మనగాని స్వప్న, కవిత, మాధురి తదితరులతో పాటు స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 02 (జనం సాక్షి )** వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూలులో గురువారం విద్యార్థులకు దంత వైద్య నిపుణులు డాక్టర్ వి సంధ్య ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది విద్యార్థుల దంతాలను పరిశీలించారు. వీరిలో సుమారు 20 మంది విద్యార్థుల దంత సమస్యలను గుర్తించి తదుపరి చికిత్స కోసం తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాం డెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం ద్వారా అనుభవజ్ఞులైన దంత వైద్యులచే విద్యార్థులకు దంత ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. దీని వల్ల పిల్లలు చిన్నప్పటి నుంచే తమ దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడం నేర్చుకుంటారని తెలిపారు. డాక్టర్ వి సంధ్య మాట్లాడుతూ పిల్లలలో సాధారణంగా చిగుళ్ళ నుంచి రక్తం కారడం, చిగుళ్ల వాపు, పంటి నొప్పి, ఇన్ఫెక్షన్ల వంటివి వస్తుంటాయని వాటిని ప్రారంభంలోనే గుర్తించి అవసరమైన చికిత్సల ద్వారా నయం చేసుకోవాలని తెలిపారు. అలాగే పిల్లలు సరైన విధంగా పళ్లు తోముకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, రోజూ రెండు సార్లు బ్రష్ చేయడం వంటి మంచి అలవాట్ల గురించి విద్యార్థులకు తెలియజ ేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ను మిస్సింగ్ పై గ్రామసభలో ఫిర్యాదు

## ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం

**మహాదేవపూర్: ఏప్రిల్ 2( జనం సాక్షి).** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేఘా పార్కుల్లోని మొక్కల పెంపు కోసం నాలుగు వేలలీటర్ల సామ్యార్థం కలిగి ఉన్న వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయగా దానిని దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారంరోజున మహదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి కల్పనకు ఫిర్యాదు పత్రాన్ని ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండల కేంద్రంలో బొమ్మపూర్ క్రాస్ వద్దగత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పార్క్ లో సుమారు 4000 లీటర్లు సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు మొక్కలపెంపు కోసం ప్రభుత్వం సొమ్ముతో ఏర్పాటు చేయగా దానిని దుర్వినియోగం చేశారని మహాదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం ఆరోపిస్తూ గ్రామ సభలో ఫిర్యాదు చేశారని తెలిపారు. చెట్ల పెంపు కోసం ఏర్పాటు చేసిన ఈ వాటర్ ట్యాంక్ ను సదరుఉపాధి హామీలు పనిచేస్తున్న వ్యక్తి ఇంటి దగ్గర ఎలా ఉంటుందని దీనికి సహకరించిన అధికారులు ఎవరని వీరిపై చర్యలు ఎందుకు తీసుకుంట లేరని గ్రామసభలో ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి మెగా పార్కు కోసం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను తీసుకెళ్లిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం. ఎమ్మార్పీఎస్ శ్రేణులు లింగాల సమ్మయ్య. చింతకుంట్ల రాము. తదితరులు పాల్గొన్నారు.



# భీమదేవరపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి:మార్చి 02 (జనం సాక్షి)**భీమదేవరపల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పచ్చునూరు భాస్కర్‌కు రూ. 92,500, మాచర్ల కుమార్ స్వామికి రూ. 1,05,000, మాచర్ల రజనీకాంత్‌కు రూ. 60,000, వేముల మాధవికి రూ. 21,000, తాళ్లపల్లి లలితకు రూ. 20,000 చెక్కులను అందజేశారు.నాయకులు మాట్లాడుతూ, ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి సదానందం, మార్పాటి గురువారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బా శంకర్, మాచర్ల సదానందం, చాగంటి వెంకటేశ్వర్లు,ఎలకపల్లి ప్రేమలత,మార్పాటి సింధు, మార్పాటి లలిత రెడ్డి,సాతూర్ విజయ,శాలువా సంధ్య, తాళ్లపల్లి రాణి, పచ్చునూరి కర్ణాకర్, పోల మొగిలి, పచ్చునూరి ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలి

## సర్వాయి పాపన్న త్యాగలను మరవద్దు

## గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్

## గోపా మండల అధ్యక్షులు సమ్మెట సుధాకర్ గౌడ్



**గూడూరు,ఏప్రిల్02(జనంసాక్షి):**బహుజనుల ఆత్మగౌరవం కోసం,పీడీత పక్షాల కోసం, జీవితాంతం పోరాడిన మహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావి తరాలకు అందించాలని గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్,గోపా మండల అధ్యక్షులు సమ్మెట సుధాకర్ గౌడ్ అన్నారు.గురువారం గూడూరు మండల కేంద్రంలో శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ,వర్ధంతి వేడుకలు కౌండిన్య గోపా పొదుపు సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ,వర్ధంతిని ఘనంగా నిర్వహించుకొని మహావీరుని స్మరించుకుంటూ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పీడిత జనుల కోసం ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దార పోసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. తెలంగాణ ప్రాంతంలో మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రముఖ యోధుడని,ఆయన ప్రజల కోసం పోరాడిన ధైర్యవంతుడిగా పేరొందరని అన్నారు.యువతలో దేశభక్తిని,అయన త్యాగలను గుర్తు చేసుకోవాలని, యువతలో దేశభక్తిని సామాజిక స్ఫూర్తిని పెంపొందించారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య అధ్యక్షులు కన్న వెంకటేశ్వర్లు గౌడ్,కమిటీ సభ్యులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్,మేడి ప్రవీణ్ గౌడ్,గోపగాని శ్రీనివాస్ గౌడ్, బాల్న సురేష్ గౌడ్,కప్పల అనిల్ గౌడ్,బత్తిని శంకర్ గౌడ్, పూజారి సందీప్ గౌడ్, నలమాస సురేష్ గౌడ్,భీమా గాని వేణు గౌడ్,పానుగంటి రామకృష్ణ గౌడ్,పానుగంటి అజయ్ గౌడ్,కూలర్ రంజిత్ గౌడ్,బుర్ర జోగులు గౌడ్, నలమాస శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య పొదుపు సభ్యులు,గౌడ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయ సాధనలో పయనించాలి

## సీఐ నరేష్ కుమార్ గౌడ్

### భూపాలపల్లిలో ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో పయనించాలని సీఐ నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, అయన గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ చేసిన సేవలు మనందరికి గర్వకారణమన్నారు. ప్రతి మండలకేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కూనూరి సురేష్ గౌడ్, బుర్ర సునిత గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, జగన్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గైని ఎల్లా గౌడ్, నాగపూరి సమ్మయ్య గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, విజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగస్ఫూర్తి యువతకు ఆదర్శం

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 2(జనంసాక్షి):** గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సామాజిక సమానత్వం, న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమనిఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను స్మరించుకోవడం ద్వారా సమాజంలో మంచి విలువలు పెంపొందుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది కూడా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, డీఎల్పీఓ (ఇంచార్జి )వెంకట్ రెడ్డి, దిశ కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ కుర్మ సంఘం జనరల్ సెక్రటరీ జోయ మల్లేష్, వైద్యులు బిక్షపతి, బీసీ జేఏసీ అధ్యక్షులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**హన్మకొండ ప్రతినిధి ఏప్రిల్ 2 (జనం సాక్షి) :**పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డి ఆర్ ఓ సత్యపాల్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.



# నల్ల రాతి శిల్పాలు అద్భుతం



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 2(జనంసాక్షి):**చారిత్రక నగరంలోని కాకతీయులనాటి నల్ల రాతి శిల్పాలు ఓరుగల్లు కోటలో అద్భుతమని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ గురువారం కోటను సందర్శించారు. భారత్ దర్శన్ లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో ట్రైనింగ్ పొందుతూ చారిత్రక పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. వారికి తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ దేనబోయిన రవి యాదవ్ కోటలోని కళాతోరణాలను ఏకశిలా కొండను నల్ల రాతి శిల్పాలను ఒక్కొక్కటి చూపించుకుంటూ, వాటి గురించి వివరించుకుంటూ, వారిని ముగ్ధుల్ని చేశాడు. రాతికోటపై కేరింతలతో ఆనందంతో తిరిగి రామప్పకు వెళ్లారు. వారి వెంట టూరిజం ఆఫీసర్స్, టూరిస్ట్ పోలీస్ ఆనంద్ శ్రీనివాస్ తదితరులు వారి వెంట వచ్చారు.

## కాంగ్రెస్ ప్రభ బండిని ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2 ( జనం సాక్షి):** ఉప్పరపెల్లి గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి, యువ నాయకుడు వట్టె శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభ బండిని ఏర్పాటు చేశారు. ఈ ప్రభ బండిని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ టెంకాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి గుగులోతు ఈర్య నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్లు కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, భూక్య బుజ్జి సురేష్, పురం అనిత రాంబాబు, మైధం రాకేష్, ఉప సర్పంచ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందె వెంకటేశ్వర్లు, వట్టె శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు పులిశెరు రాజేందర్, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు మచ్చిక కుమార స్వామి, జీడిగడ్డ తండా గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు బొంధ్యాలు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లిలో గ్రామసభ నిర్వహణ -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన



**కాళేశ్వరం , ఏప్రిల్ 03 , ( జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని మద్దులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామసభ గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ఆధ్వర్యంలో జరిగింది.ఈ గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, సన్న రకం పత్తి కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి పథకం , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల వివరాలు తెలియజేశారు. ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు దేవిక, శ్రావణి, మన్నక్క, తేజస్విని, పంచాయతీ కార్యదర్శి పి స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు సదయ్య, జీపీఓ రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆశ వర్కర్ స్వరూప , అంగన్వాడి టీచర్లు శ్రీకళ, వివో ఏ మొండయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మందమర్రిలో పర్యావరణ చర్యలపై కేంద్ర బృందం పరిశీలన



**రామకృష్ణా పూర్, ఏప్రిల్ 02(జనంసాక్షి):** సింగరేణి మందమర్రి ఏరియాలో అమలు చేస్తున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల బృందం గురువారం పరిశీలించింది. కేంద్ర పర్యావరణ శాఖ సలహా దారు తరుణ్ కత్తుల నేతృత్వంలోని బృందం, సింగరేణి కార్పొరేట్ జి.ఎం (ఎన్విరాన్మెంట్) సైదులు, ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణలతో కలిసి రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గని పరిసరాలను సందర్శించింది.గనుల వద్ద చేపడుతున్న కాలుష్య నివారణ చర్యలు, ట్రావెలింగ్ రోడ్ల వెంట హరితహారం కింద చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్, పరిసరాల్లో పెరిగిన పచ్చదనం పై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఇంకుడు గుంతలు, ఫిల్టర్ బెడ్లను తనిఖీ చేసి, నీటి శుద్ధి, పునర్వినియోగంపై సూచనలు చేశారు.అనంతరం ఎస్.డి.టి.సి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పర్యావరణ సమతుల్యత కోసం తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పర్యావరణ నిబంధనల అమలులో యాజమాన్యం చూపుతున్న చొరవను కేంద్ర బృందం అభినందించింది.ఈ పర్యటనలో ఎస్.ఓ. టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఆర్కే ఓసి మేనేజర్ పంకజ్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించాలి
### ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నెరడిగొండ ఏప్రిల్2(జనంసాక్షి):** అధికారుల లోపంతో నాయకులు బద్నాం అయితే సహించను,అధికారులు తప్పులు చేసి వెళ్ళిపోతే ఆ మచ్చ స్థానిక నాయకులపై పడుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు.గురువారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా నెరడిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు.ముందుగా తెలంగాణ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతీ సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు .అధికారుల లోపాల పట్ల గ్రామంలో ఎమ్మెల్యే ఉన్న సమస్య పరిష్కారం కాలేదని బద్నాం అయితే సహించబోమని మండిపడ్డారు.తప్పులు చేసి అధికారులు బదిలీపై వెళ్ళిపో తుంటారు కానీ గ్రామాల్లో శాశ్వతంగా ఉండే నాయకులుపై ఆ మచ్చ పడుతుందన్నారు. గ్రామంలో ప్రతీ అర్హులకు పథకాలు అందజేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశి ంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు నాయ కులు వివిధ శాఖల అధికారులు ఎంపీడీఓ శేఖర్ జీపీ సెక్రటరీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ముఖ్యం



**నెరడిగొండ ఏప్రిల్2(జనంసాక్షి):** గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వాగ్దరి గ్రామ సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్,ల ఖంపూర్ సర్పంచి సెడమకి సుజాత గంగాధర్ లు అన్నారు. గురువారం రోజున మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.99 రోజుల పాటు 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా వాగ్దారి లక్కంపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ విజయ్ కుమార్ సేడ్మకి సుజాత అధ్యక్షతన ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా మండల డిటిఓ హాజరు అయ్యారు. తెలంగాణ జాతీయ గీతంతో ప్రారంభమైన సభలో ప్రభుత్వ నూతన పతకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామల్లో ఉన్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి పాలక వర్గం హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శిలు అంగన్వాడీ టీచర్లు వార్డు విఓ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

**కడెం: ఏప్రిల్ 2(జనం సాక్షి)** కడెం మండలంలోని పాండాపూర్ గ్రామంలో వెలిసినటువంటి శ్రీ హనుమాన్ ఆలయాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ నేతల తో కలిసి హనుమాన్ ఆలయానికి హాజరై అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మహా అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి పొద్దుటూరి సతీష్‌రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ముడికే మల్లేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ ఆడే విజయ, 



నవాబ్ పేట్ మాజీ సర్పంచ్ రాపెల్లి రాజలింగం,నాయకులు ఐ శేఖర్,ప్రతాప్,నారాయణ, అంజన్న, మల్లయ్య, గోపి, రాజన్న ,ధర్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెడ్మా బోజ్జు పటేల్ కు ఘన సన్మానం



### డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామకంపై కృతజ్ఞతలు తెలిపిన పొద్దుటూరి సతీష్ రెడ్డి

**కడెం: ఏప్రిల్ 2 (జనం సాక్షి)** ఇటీవల జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం లో చోటు దక్కిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) ప్రధాన కార్యదర్శిగా పొద్దుటూరి సతీష్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్సు లుగా బుర్ర దేవందర్ గౌడ్ దుర్గం మల్లేష్ లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని కాంగ్రెస్ నేతలతో కలిసి ఉట్నూర్ లో క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి గారు మాట్లాడుతూ... తను గత దశాబ్దం కాలం నుండి పార్టీని నమ్ముకుని పార్టీకి చేసిన అనేక సేవలను పార్టీ, ఎమ్మెల్యే బోజ్జు పటేల్ తనపై ఎంతో నమ్మకం ఉంచి డిసిసి ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కి మరియు కాంగ్రెస్ అధిష్టానం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకత్వం నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుల తుమ్మల మల్లేష్ యాదవ్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ.మండల నాయకులు బొడ్డు గంగన్న.తాటి సంజీవ్ పటేల్. కోలా శ్రీనివాస్ కొండాపురం లక్ష్మణ్ . ఒడ్నాల సత్యం. నర్సింగ్ రమేష్. దండుగుల యాదగిరి. దిస్ లింబన్న. షేక్ రఫిక్. బబ్లు. పడిగేల రాజు. గాండ్ల శేఖర్ తుమ్మల ప్రతాప్ యాదవ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళల ఆర్థికాభివృద్ధే 'ప్రజా పాలన' లక్ష్యం
### DRDO పీడీ విజయలక్ష్మి

**కుబీర్,ఏప్రిల్02,(జనంసాక్షి):** ప్రతి మహిళా సంఘాల్లో చేరి ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఐ=ఐూ) పీడీ విజయలక్ష్మి పేర్కొన్నారు. కుబీర్ మండలంలోని 42 గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామ సభల్లో భాగంగా ఆమె కుబీర్ మేజర్ గ్రామ పంచాయతీ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కిషోర బాలికల నుండి 60 ఏళ్లు దాటిన వృద్ధ మహిళల వరకు ప్రతి ఒక్కరూ పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. మహిళలు సంఘాలుగా ఏర్పడటం వల్ల ఆర్థికంగా బలపడతారని, తద్వారా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆమె స్పష్టం చేశారు. వలసల నివారణకు మహిళా సంఘాలు ఒక గొప్ప వేదిక అని ఆమె కొనియాడారు.అభివృద్ధి పనులపై చర్చ – తీర్మానాలు:మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగిన ఈ సభల్లో గతంలో చేపట్టిన పనులను సమీక్షించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై గ్రామస్తులతో చర్చించి తీర్మానాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల హాజరు శాతం పెంపుపై చర్చించారు. అలాగే, గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలు, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తీర్మానం చేశారు. ప్రధానంగా గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి ఎద్దడి లేకుండా చూడటంపై చర్చించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు,వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైన విద్యార్థినిని ఆసుపత్రికి తరలించిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అస్వస్థతకు గురైన విద్యార్థినిని చూసిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, మానవతాదృక్పాతంతో ప్రభుత్వ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించేందుకు వెళ్లారు. కాగా గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి భా పూలే గురుకుల పాఠశాలలో చదువుతూ పదవతరగతి పరీక్షలు రాస్తున్న కీర్తన అనే విద్యార్థిని ఉదయం పరీక్షా కేంద్రానికి వచ్చినప్పటి నుండి అలసటగా ఉందని శ్వాస ఆడడం లేదని ఇబ్బందులు పడుతుండగా పరీక్ష కేంద్రం పరిశీలనకు వెళ్లిన జిల్లా కలెక్టర్ విషయం తెలుసుకొని వెంటనే ప్రభుత్వ వాహనంలో తన వ్యక్తిగత సిబ్బందిని వెంట పంపి ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి తిరిగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అస్వస్థతకు గురైన విద్యార్థినితో మాట్లాడి ధైర్యం చెప్పి తిరిగి పరీక్షా కేంద్రానికి ప్రభుత్వ వాహనంలోనే తరలించారు. జిల్లా కలెక్టర్ స్పందించిన తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ, అభిందించారు.

# గ్రామాలలో ఏకకాలంలో గ్రామసభలు

## చేపట్టాల్సిన పనుల పై పలు తీర్మానాలు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2 ( జనం సాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మండలం లోని 30 గ్రామాలలో ఏకకాలంలో గ్రామసభలను నిర్వహించారు. చెన్నారావుపేట, జల్లి, ఖాదర్ పేట, ఎల్లాయగూడెం, లింగగిరి, కోనాపురం, ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా, కాల్ నాయక్ తండా, అక్కల్ చెడ, పాపయ్యపేట, అమృతండా, ధర్మ తండా, బోడ మాణిక్యం తండా, చెరువు కొమ్ము తండా, 16 చింతల తండా, తోపనగడ్డ తండా, లింగాపురం, తిమ్మరాయిని పహాడ్, అమీనాబాద్, పత్తి నాయక్ తండా, గొల్లపల్లి, గొల్లభామ తండా, సూర్యాపేట తండా, భోజేర్వు, పుల్లయ్యబోడు తండా, బాపునగర్, కంది గడ్డ తండా, జోజిపేట నారాయణ తండా, శంకరం తండా గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. ముందుగా రాష్ట్ర గీతాలాపన నిర్వహించి సీఎం వీడియో సందేశాన్ని వినిపించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల గుర్తింపు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై గ్రామసభలలో చర్చించారు. అనంతరం గ్రామాలలో చేపట్టాల్సిన పనులపై పలు తీర్మానాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో ఆయేషా పర్వీన్, తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ, పశువైద్యాధికారి మంజీలాల్, సర్పంచులు కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, గూడ సంధ్య మహేందర్, పురం అనిత రాంబాబు, భూక్య బుజ్జి సురేష్, భూక్య మహబూబ్ సింగ్ రాథోడ్, ఉమా మోహన్ నాయక్, భానోతు విక్రమ్, లావుడియా చందు, మెడబోయిన రజిత కుమార్, జినుకల కనకమల్లు, దారా రంజిత్, మైదం రాకేష్, ధారావత్ రమేష్, బుర్ర సుదర్శన్ గౌడ్, మాలోతు రామచంద్రు, గుగులోతు బాలు నాయక్, బోడ వీరా సింగ్, గుగులోతు నీల, లావుడియా తిరుపతి, బోడ రవి, యాట సుధాకర్, బానోతు వినోద, చిలపాక అనిత మొగిలి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు



## అల్వాల రమేష్

**బచ్చన్నపేట ఏప్రిల్ 2 ( జనం సాక్షి):**బచ్చన్నపేట మండల ప్రజలకుగుడ్ ఫ్రైడే ఈస్టర్ శుభాకాంక్షలు అల్వాల రమేష్ తెలిపారు. గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కల్వరిలో ఏసుక్రీస్తు శిలువ వేయబడటం విచారణ మరియు మరణం అనే పవిత్రమైన క్రైస్తవ స్మరణం దినం గుడ్ ఫ్రైడే అని ఈస్టర్ అనగ ఆదివారం నాడు పునర్తానము వేడుకకు ముందు ఉపవాసం ప్రార్థన మరియు త్యాగంపై ధ్యానం చేసే రోజు పవిత్ర వారానికి ముగింపు అని సిలువ వేయడం (సుమారు క్రీ. శ :33 ) పొంతియస్ పిలాతు చేత ఏసుకు విధించడం సిలువ వేయబడిన రోజు గౌరవిస్తుంది రక్షణ మరియు నిత్యజీవము వాగ్దానము కారణంగా విషాదనాన్ని ఒక మంచి రోజుగా మార్చిన అంతిమ త్యాగానికి నిలుస్తుంది నమ్ముతారని అన్నారు. ఈరోజు విషాదకరమైనది అయినప్పటికీ మరణం పై విశ్వాసము సాధించే విజయంపై దృష్టి సారించి ఒక పవిత్ర దినముగా కాబట్టి మంచి రోజున అని పిలుస్తారు. గుడ్ ఫ్రైడే ఈ తేదీ ప్రతి సంవత్సరం మారుతుంది ఎందుకంటే అన్ని దేశాలలో, ప్రతి గ్రామం నుండి మొదలుకొని మండలం జిల్లా రాష్ట్రం మరియు అంతర్జాతీయ దేశాలలో గుడ్ ఫ్రైడే హాలిడే ప్రకటిస్తారు చర్చి ప్రార్ధనలు ఊరేగింపులు మరియు నిశ్శబ్దం వాక్యములతో ప్రార్థనలతో దేవుని ఆరాధిస్తారు భారతదేశంలో ఇది గెజిటెడ్ సెలవు దినము క్రైస్తవ సమాజలు సాంప్రదాయాలుగా ఉపవాసాలు ప్రార్థనలతో ఆ రోజులు పాటిస్తారని యేసు సిలువపై వేలాడరని గంటలకు చాలామంది క్రైస్తవులు విశ్వాసులు ఉదయము 9 గంటల నుండి 12 గంటల వరకు 12 గంటల నుండి మూడు గంటల వరకు ప్రత్యేకతగా దేవుని ఆరాధనలో దేవుని మహిమ పరుస్తూ మూడు గంటల తర్వాత సమాధి చేయబడిందని దేవుడు యేసు క్రీస్తు ఆదివారం నాడు తెల్లవారుజామున తిరిగి లేస్తాడు పునర్ధానము అదే రోజు ఈస్టర్ పండుగ అని జరుపుకుంటారు అని తెలిపారు

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## కలెక్టరేట్‌లో ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంపేడు అంగన్వాడీ సెంటర్లో బాలింతలకు పౌష్టికాహార పంపిణీ చేసిన సర్పంచ్ ఇసంపల్లి హారిక



**టేకుమట్ల ఏప్రిల్ 01 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామంలో బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ "ఇసంపల్లి హారిక ముఖ్య అతిథిగా హాజరై, గ్రామంలోని బాలింతలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన తల్లీబిడ్డల ఆరోగ్యంతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్నారులి. ముఖ్యంగా ప్రసవానంతరం బాలింతలు ఎదుర్కొనే శారీరక బలహీనతను, రక్తహీనతను అధిగమించేందుకు ప్రోటీన్లు అధికంగా ఉండే కోడిగుడ్లు పౌష్టికాహారం ఎంతో అవసరమని ఆమె వివరించారుకార్యక్రమ విశేషాలుప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలద్వారా అందుతున్న పౌష్టికాహార పంపిణీని సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించారుప్రతి బాలింత తమ ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు గ్రామంలోని గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా విభాగాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కోటి మందిని కోటీశ్వరులను చెయ్యడమే రేవంత్ సర్కార్ లక్ష్యం

## రేగొండ గ్రామ సభలో ఎమ్మెల్యే గండ్ర




**రేగొండ,ఏప్రిల్ 02( జనం సాక్షి):**మండల కేంద్రంలో రేగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు "కోటి మందిని కోటీశ్వరులను చేయాలి" అనే లక్ష్యంతో పనిచేస్తున్నారని, అదే దిశగా ప్రభుత్వం కట్టుబడి ముందుకు సాగుతోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 28 నెలల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళు వంటి హామీలు నెరవేర్చలేదని విమర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని, ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎంపీడీఓ, ఎంఆర్ఓ, మరియు అధికారులు,గ్రామ సర్పంచ్ వారణాసి మౌనిక-అంజి,సంపత్ రావు, భూపాలపల్లి మార్కెట్ చైర్మన్ గుతొజు కిష్టయ్య,ఉప సర్పంచ్ ఎల్దండి రమేష్ మండల నాయకులు,స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నచ్చన్ ఎల్లాపూర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ

**కడెం: ఫిబ్రవరి 2(జనం సాక్షి)** కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డు స్పందన గంగన్న ఆధ్వర్యంలో గురువారం రోజున"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చిస్తూ, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై సమగ్రంగా చర్చించారు. ఈ గ్రామ సభకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై గ్రామ అభివృద్ధికి పలువురు తమ సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఐకేపీ ఏపీఎం గంగాధర్, గ్రామ కార్యదర్శి శాంత, ఎఫ్ఏ కమలాకర్, ఉప సర్పంచ్ లక్ష్మి, వార్డ్ సభ్యులు, పీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ రాజసుధ, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, సుమలత, ఏఎన్ఎమ్ మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం



**నడికూడ, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**నడికూడ మండలం కౌకొండ గ్రామం లో గురు వారం రోజున పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ యువత లో దాగివున్న క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆర్గనైజర్ చందా కుమారస్వామి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ కుమార్, కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ లీగ్ నిర్వహకులు శనిగరపు సుహిదర్ చంద్ర, రామంచ రాజేందర్, మండల నాయకులు నల్లేల లింగమూర్తి, తిప్పర్తి సాంబశివారెడ్డి పాలకుర్తి సదానందం,పోచంపల్లి రఘుపతి, పురేళ్ళ భాస్కర్,పులిగిల్ల ఉప సర్పంచ్ రాసమళ్ళ మల్లికార్జున్, కౌకొండ ఉప సర్పంచ్ రాజు, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, భాషబోయిన ఐలయ్య, రఫీ, తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి, గుడికందుల శివ, కోడెపాక నరేష్, యూత్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ జడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై పలు అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ సతీష్‌ను పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 227 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయా, లేదా అనే విషయాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి సౌకర్యాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్ ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల కేసులు ఎత్తివేయాలి



**బచ్చన్నపేట ఏప్రిల్ 2 ( జనం సాక్షి):** తెలంగాణ వచ్చి 12 తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 12 ఏళ్లు గడుస్తున్నా, నాడు పోరాడిన ఉద్యమకారులకు మాత్రం కష్టాలు తప్పడం లేదు. సమైక్య రాష్ట్రంలో 'మా తెలంగాణ మాకు కావాలి' అని గళమెత్తినందుకు నమోదైన కేసులు నేటికీ వారిని వెంటాడుతూనే ఉన్నాయి. తమకు పథకాలు ముఖ్యం కాదు, ప్రత్యేక రాష్ట్రమే ముఖ్యమని నాడు మొక్కవోని దీక్షతో పోరాడిన ఉద్యమకారులు నేడు న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమం సందర్భంగా తెలంగాణ నినాదాలు మిన్నంటాయి. ఆ సమయంలో తెలంగాణ కోసం నినదించినందుకు సమైక్య పాలనలోని అధికారులు సుమారు పదిమందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. ఈ కేసులో ఆరుట్ల దశమంత రెడ్డి, కోనేటి స్వామి, బూరుగు సురేష్ గౌడ్, బూడిద కిష్టయ్య, ముసిని బాబు తదితరులు సుమారు 15 ఏళ్లుగా కోర్టు మెట్లు ఎక్కుతున్నారు."తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తయినా, మాపై ఉన్న ఉద్యమ కేసులు ఎత్తివేయకపోవడం బాధాకరమని వారన్నారు.నాడు జైలుకు వెళ్లాం నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. మా గోడును పట్టించుకునే వారు లేరా?" అని వారు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, నాటి ఉద్యమ కాలంలో నమోదైన ఈ అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఉద్యమకారులకు ఈ కోర్టు తిప్పల నుండి విముక్తి ప్రసాదించాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**నల్లబెల్లి, ఏప్రిల్ 02 (జనం సాక్షి):** మండలంలోని కొండైల్ పల్లె గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. సందర్భంగా అతను మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ సర్కారు నిస్వార్థ పాలనను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల స్వప్న, మండల నాయకులు ఎరుకుల నరేష్, కొమురారెడ్డి, కుసుంబ రఘుపతి, జిల్లా మునీందర్, బత్తిని మహేష్, దేగల కృష్ణ,ఉపసర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ప్రారంభం

### మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్



**గూడూరు,ఏప్రిల్02(జనంసాక్షి):**ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మండలంలోని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ రైతులకు సూచించారు.గురువారం గూడూరు మండల కేంద్రంలో రైతులకు ఉపయోగపడే ప్రభుత్వ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు మండల పరిసర ప్రాంతాలలో రైతులు ఈ సీజన్ లో మొక్కజొన్న పంటను దాదాపు 60 శాతం మంది రైతులు వేయడం జరిగిందని,రైతులని దృష్టిలో పెట్టుకొని గూడూరు ప్రాంత రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా మండల కేంద్రానికి ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని మంజూరు చేశామని తెలిపారు.అదేవిధంగా రైతులు ఎక్కువ మోతాదులో మొక్కజొన్న పంట అధిక దిగుబడి వస్తుందని,ఆ పంటనే అధికంగా వేస్తున్నారని,రైతులు దానికి బదులు వేరే పంటను కూడా పెంపొందించాలన్నారు.అధికంగా మొక్కజొన్న సాగు చేయడం వల్ల భూమి యొక్క భూసారం తగ్గి,పంట దిగుబడి కూడా తగ్గుతుందని తెలిపారు.రైతులు పంట మార్పిడి చేయడం వల్ల భూమి యొక్క సాగు పెరిగి, రైతులు కూడా లాభదాయకంలో నిలుస్తారని వ్యాఖ్యానించారు.రైతులు పండించిన పంట నష్టం వచ్చిన,రైతు కుటుంబాల ఇళ్లలో గొడవలు జరిగిన తట్టుకోలేక మరి ఎక్కువ మోతాదులో గడ్డి మందుని సేవించి,క్షణికావేశంలో ప్రాణాలను కూలిపోతున్న తరుణంలో పారిక్యాట్ అనే గడ్డి మందును నిషేదించే విధంగా అసెంబ్లీలో ఈ తీర్మానాలు తీసుకువచ్చి నేడు గడ్డి మందును వాడకుండా అసెంబ్లీ తీర్మానంలో ప్రవేశపెట్టి దానిని రద్దు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి,జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి,మండల అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు,వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్,సర్పంచులు ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు అదేవిధంగా మార్కెట్ వైస్ చైర్మన్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మొక్కజొన్న రైతులను దోచుకుంటున్న దళారులు

### ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వస్కుల మట్టయ్య పెద్దారపు రమేష్



**నర్సంపేట .ఏప్రిల్ 4 (జనం సాక్షి)** రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్నలను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు వ్యాపారులు మద్దతు ధర కంటే క్వింటాకు 800 రూపాయల వరకు తగ్గించి కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నదని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వస్కుల మట్టయ్య పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మార్క్ఫెడ్ నాఫెడ్ సివిల్ సప్లై లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అమలయ్యేలా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పండించే ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు పెట్టాలని కోరారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య అధ్యక్షతన వరంగల్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు రాష్ట్రంలో పత్తి పంట వేసి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ క్రమంలో పత్తి పంటను తీసివేసి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న పంటను వేసి యూరియా కొరత తట్టుకొని ఆరుగాలం కష్టించి మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వశీ ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు 2400 రూపాయలు అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా దళారులకు వ్యాపారులకు వంత పాడటం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు మొక్కజొన్నలు అమ్ముకునే విధంగా అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. అందుకోసం ఈనెల 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మార్కెట్లలో పంటల క్రయవిక్రయాలను రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి ఈ నెల 9న వరంగల్ మార్కెట్ 15న ఖమ్మం మార్కెట్ రైతు సంఘం ప్రతినిధి బృందం పర్యటిస్తుందని తెలిపారు. దేశంలో రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), జమ్మూరి కిసాన్ సభ (జే కే ఎస్) విలీన ఐక్యత మహాసభలు మే 12 13 14 తేదీల్లో చారిత్రాత్మక వరంగల్ నగరంలో జరుగుతాయని ఈ మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాల రైతు ఉద్యమ ప్రతినిధులు హాజరై భవిష్యత్తు రైతాంగ ఉద్యమ కార్యాచరణను చర్చించి ప్రకటిస్తారని అందుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆవిష్కరించినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి అన్ని వర్గాల ప్రజానీకం సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు కుసుంబా బాబురావు వి తుకారాం నాయక్ మహమ్మద్ ఇస్మాయిల్ కుర్ర రవీందర్ గౌడ్ సింగతి మల్లికార్జున్ కర్ర రాజిరెడ్డి మారం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సిపిఎం మేకపోతుల ప్రభబండి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలలో సిపిఎం పార్టీకి సంబంధించిన మేకపోతుల ప్రభ బండి పలువురిని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా బుధవారం రాత్రి గుడి చుట్టూ ఎడ్లబండ్లు, వివిధ పార్టీల ప్రభ బండ్లు తిరిగాయి.ఈ సందర్భంగా సిపిఎం మేకపోతుల ప్రభ బండి ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. మేకపోతుల ప్రభ బండిని మహిళలు నృత్యాలు చేసుకుంటూ జీడిగడ్డ తండా గ్రామం నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి వరకు ఆటపాటలతో తీసుకువచ్చి గుడి చుట్టూ తిరిగి శ్రీ రామలింగేశ్వర స్వామికి మొక్కులు చెల్లించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఆర్థిక అభివృద్ధితో బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, సిపిఎం నాయకులు కుక్కల అశోక్, భూక్య కిషన్, భూక్య ఊమ్లా, లచ్చు నాయక్, భూక్య బానే, మడ్డి కుమారి, గొల్లపల్లి రాజ్ కుమార్, కుక్కల రాజు, కసరబోయిన కట్టయ్య, గుడిగంటి మొగిలి, భూంబత్తుల కట్టయ్య, భూక్య రఘు, వీరన్న, మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వముఅమలుచేసిన పథకాలను గ్రామసభలద్వారా ప్రజలకు అవగాహన

## జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**మహదేవపూర్: ఏప్రిల్ 2( జనంసాక్షి) .** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో. మహదేవపూర్ మండలములోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులఅధ్యక్షతన ప్రత్యేక అధికారులు సమక్షములో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. గ్రామసభలకు గ్రామ ప్రజలుఅధిక సంఖ్యలు హాజరైనారు. మహదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ హసీనా భాను అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జెడ్పిసిఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞ సందేశాని గ్రామ ప్రజలముందు గ్రామసభల్లో రాష్ట్రీయ గీతంతో మొదలుపెట్టి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గురువారం మహదేవపూర్ గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి. స్థానిక సర్పంచ్ హసీనా భాను. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు. మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసినసంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకుఅందించిన పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రజలకు అందించిన పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్ సన్నరకం బియ్యం. ఫోను చేయుట పెన్షన్లు గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల వివరాలను గ్రామసభల్లో ప్రజల ముందు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హసీనాబాను.జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు. ఎంపీడీవో రవీంద్రనాథ్. నాయబ్ తాసిల్దార్. సిడిపిఓ అయితరాధిక. ఉప సర్పంచ్ తుంగల శ్రీజ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కల్పన మహిళా సంఘాలు అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన



**మంగపేట ఏప్రిల్ 02(జనంసాక్షి)**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిషాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామాల అధివృద్ధికి ఎంతో గానో దోహదపడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బానోత్ బద్రు అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని 25 గ్రామపంచాయతీల పరిధిలో ఆయా ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ గ్రామ సభకు తహసిల్దార్ తోట రవీందర్, కోమటిపల్లి గ్రామ పంచాయతీ గ్రామసభ కు ఎంపీడీవో బానోత్ బద్రు నాయక్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీ ప్రజలు గ్రామాల్లోని సమస్యలు, సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి పనుల విషయమై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లోని దీర్ఘకాలిక సమస్యలపై అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలు నేరుగా తెలుసుకొని గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి చూపడానికి ఎంతకాలం దోహదపడుతుందని వారన్నారు. అనంతరం గ్రామ సభలో ప్రజల నుండి వచ్చిన సమస్య లను సత్వరమే పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాల అమలు ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. అలాగే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై టివిఆర్ సూరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామసభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో బానోత్ బద్రు నాయక్, డిప్యూటీ తాహసిల్దార్ మల్లేశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ కృష్ణారావు, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ అంకుష్, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శిలు, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో అధికారులను నిలదీసిన ప్రజా ప్రతినిధులు



**ఆత్మకూర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో లో భాగంగా హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని 16 గ్రామపంచాయతీలో గ్రామసభలు స్థానిక సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించడంతో ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు అందరు పాల్గొని గ్రామసభలు నిర్వహించారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు అర్షం మధుకర్ గ్రామస్థాయి అధికారులను నిలదీశారు. గ్రామంలో మహిళా సంఘాల వద్ద కొందరు మహిళా నేతలు కమిషన్లు తీసుకుంటూ మహిళా సంఘాలకు రుణాలు ఇప్పిస్తున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా గ్రామ పరిపాలన అధికారి గ్రామంలో ఉండడం లేదని గ్రామంలోనే కార్యాలయాన్ని ఏర్పరచుకొని గ్రామ రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ అరిశం బలరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మేము గ్రామ అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశామని మా యొక్క పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రామ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మేము కూడా ఎంతో కష్టపడి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడుక నీరజ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ కిన్నెర ప్రేమ్చంద్, గ్రామ కార్యదర్శి జితేందర్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి పరిపూర్ణాచారి, వ్యవసాయ అధికారి నరేష్ తో పాటు గ్రామ వార్డు సభ్యులు మహిళా సంఘ సభ్యులు అంగన్వాడి టీచర్లు యువజన సంఘాలు ప్రజలు అందరు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు నిరుపేదలకు వరం

## ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు వరమని ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అన్నారు.నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన పెంతల రమకు రూ. 24 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు అయింది.ఆ చెక్కును గురువారం బాధితురాలికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అభాగ్యులకు భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పాపమ్మ, పంచాయతీ కార్యదర్శి మాసాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



**పాలకుర్తి, ఏప్రిల్ 02(జనంసాక్షి)** మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక గ్రామ సభల్లో గురువారం అధికారులను ప్రజలు నిలదీశారు. పాలకుర్తి, తొర్రూరు, మల్లంపల్లి, దర్దేపల్లి, సిరిసన్నగూడెం, గూడూరు. ముత్తారం, బమ్మెర గ్రామాల్లో అధికారులను నిలదీశారు. గతంలో సిరిసన్నగూడెం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో గ్రామ సభ నిర్వహించకుండానే గత వారం రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుం బాలకు చెందిన వారే డబుల్ బెడ్ రూం ఇళ్లలో ప్రవేశించారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. వెంటనే అక్రమంగా ఇళ్లలో ప్రవేశించిన వారిని ఆ ఇండ్ల నుంచి ఖాళీ చేయిం చాలని కోరారు. తొర్రూరులో గృహజ్యోతి పథకం ఎంత మంది లబ్దిదారులకు వర్తిస్తుందని, రూ.500 గ్యాస్ సబ్సిడీ ఇస్తామని చెప్పి ఎందుకు ఇస్తలేరని అధికారులను నిలధీశారు. పాలకుర్తి. గూడూరులో నిర్వహించిన గ్రామ సభకు స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డీ.ఎస్ వెంకన్న హాజరై మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కమ్మగాని విజయ, పసులాది యోస్వామి, రేణుక, యాకూబ్, మాచెర్ల స్వరూప, రమ్య, ఎంపీడీవో రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# వేద హాస్పటల్ డాక్టర్ పై దాడి చేసిన. వ్యక్తిపై కేసు నమోదు

## చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు. సీఐ శ్రీనివాస్



**నర్సంపేట ఏప్రిల్ 2 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులో వేద స్కానింగ్ సెంటర్ కు ములుగు సతీష్ డాక్టర్ రిఫర్ చేసిన ఒక యువతి స్కానింగ్ నిర్వహించి రిపోర్ట్ అందజేశారు అయితే ఆ రిపోర్టు తప్పుగా ఇచ్చారని ఆరోపిస్తూ మార్చి 22.2026. న యువతి కుటుంబ సభ్యులు నలుగురు కలిసి స్కానింగ్ సెంటర్ చేరుకొని అక్కడ విధుల్లో ఉన్న రేడియాలజిస్ట్ డాక్టర్ సతీష్ పై దాడికి పాల్పడ్డారు ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు మేడే0 విద్యాసాగర్. ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిచ్చినట్టు టౌన్ సీఐ శ్రీనివాసు. తెలిపారు ఆయన మాట్లాడుతూ వైద్యులపై దాడులు చేయడం సరైన కాదని ఆయన అన్నారు. డాక్టర్ తప్పు చేస్తే మాకు ఫిర్యాదు చేయాలి . దాడులు చేయకూడదు ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ఎదురైతే రౌడీ షీటర్ ఓపెన్ చేస్తామని అన్నారు. చట్టాన్ని తమ చేతిలో తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంజనేయ స్వామికి కలెక్టర్ హరిత పూజలు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతి నిధి, ఏప్రిల్ 02(జనంసాక్షి ):**హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని కేస్లాపూర్ అంజనేయ స్వామి ఆలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ కె. హరిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా స్వామివారికి నిర్వహించిన అభిషేకాలు, అర్చనలు కార్య క్రమాలలో కలెక్టర్ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుక న్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ కు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారం, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి)**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియో జకవర్గంలో గురువారం గ్రామపం చాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు, మున్సిపల్ వార్డుల్లో వార్డు సభలు సర్పంచుల, వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయజయయే తెలంగాణ జననీ జయకేతనం పాటతో ప్రారంభించారు. గ్రామసభల్లో ప్రభుత్వ ం అమలు చేస్తున్న పథకాలు అయిన ఇందిరమ్మా ఇల్లు, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,సన్న వడ్ల కొనుగోలు బోనస్, కొత్త రేషన్ కార్డులు, మహిళా ఆర్థికాభివృద్ధికి సంబందించిన పథకాల గురించి అర్థమయ్యేలా వివరించారు. గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు స్వికరించి వాటిని అతి తక్కువ కాలంలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారుల ద్వారా హామీ ఇచ్చారు. ఈకార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి అండగా యూత్ కాంగ్రెస్



**తాండూర్, ఏప్రిల్ 02( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా :తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపేద ఆడపడుచు కాంపెల మమతా వివాహానికి సహాయం గా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్,ఈసా ఆదేశాల మేరకు తాండూర్ యూత్ కాంగ్రెస్ తరుపున ఎయిర్ కూలర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్డ 6వ వార్డ్ సభ్యులు పట్టెం విష్ణుకల్యాణ్,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి 7వ వార్డు సభ్యులు జుబైర్,తాండూర్ టౌన్ ప్రెసిడెంట్ 9 వార్డ్ సభ్యులు సింగరావ్ శ్రీధర్,తాండూర్ మండల్ యూత్ ప్రధాన కార్యదర్శి 1వ వార్డ్ సభ్యులు పురాంశెట్టి అరుణ్,5వార్డ్ సభ్యులు పుల్గం శ్రీకాంత్ నాయకులు బుగ్గ డైరెక్టర్కోరాళ్ల శంకర్ కాంపెల వెంకటేష్ నాయకులుపాల్గొన్నారు..

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**ఏప్రిల్ 2, (జనం సాక్షి)** మండలంలోని రాచాపూర్ గ్రామ విడిసి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం హనుమాన్ మందిరం వద్ద పూజ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ భూసి ముత్యం, ఉపసర్పంచ్ పోశెట్టి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యు లు తక్కల మధు, చిట్యాల మురళి, శాతం గంగారం, మాజీ ఎంపిటిసి బన్నెబోయిన పోశెట్టి, వార్డ్ మెంబర్లు సురేష్, రవి, గంగాధర్ మరియు యువకులు ఇర్ల ముత్యం, నాయుడు రాజశే ఖర్, శ్రీకాంత్, గంగాధర్, రజనీకాంత్, బంటు, మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్బంగా ఏరియా హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ



**ములుగు,ఏప్రిల్02(జనం సాక్షి):**-సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ పండ్ల పంపిణీ కార్యక్రమం ను హాస్పిటల్ సూపర్నెంట్ చంద్రశేఖర్, ఇంచర్ల సర్పంచ్ కుమార్ గౌడ్, టీఎన్జీవో అధ్యక్షురాలు మేడి చైతన్య గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజన విప్లవ వీరుడు అని అన్నారు వారి పోరాటచరిత్రను ఈతరం యువత తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 మంది సైన్యంతో ప్రారంభించి 12,000 మంది సైన్యాన్ని తయారు చేసుకుని గోల్కొండ కోటపైన జెండా ఎగరవేసిన రియల్ హీరో సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వృత్తి సంక్షేమానికి 5000 కోట్లు ప్రకటించాలని పెండింగ్ లో ఉన్నా ఎక్స్ గ్రేషియాలు టాడి కార్పొరేషన్ చెక్కులు విడుదల చేయాలని ప్రతి సొసైటీకి భూమి కొనుగోలు పథకం కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని. పది లక్షలఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని ఏజెన్సీ ఏరియా సొసైటీల పైన ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని వారందరికీ ఐడి కార్డులు జారీ చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పెన్షన్ సైట్ ఓపెన్ చేసి పెన్షన్ అందించాలని వారు అన్నారు .ఎన్నిక లముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దాక కల్లు గీత కార్మి క సంఘం దశల వారీగా పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోసంఘం రాష్ట్ర నాయకులు పులి నర్సింగం గౌడ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాలా మధుకర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహధికారి పొన్నం మానస గౌడ్,నవీన్ గౌడ్,డాక్టర్ కైరి అనిల్ కుమార్ గౌడ్, గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్,పైడిమల్ల రామన్న గౌడ్,రాపర్తి రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములవ్వాలి

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ

### ప్రణాళికలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్



**గూడూరు,ఏప్రిల్02(జనంసాక్షి):** ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములై సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు .ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గూడూరు మెజార్ గ్రామపంచాయతీలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అధ్యక్ష తన ఏర్పాటు చేసిన గ్రామ సభలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మురళీ నాయక్ హాజరైనారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ ంలో ప్రతి పౌరుడికి న్యాయం జరగాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంచి, ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్,సన్న బియ్యం,ఉచిత బస్సు,గృహ జ్యోతి,వివిధ పథకాలపై చర్చించి, లబ్ధిదా రుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త పథకాలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం,గ్రామానికి కావలసిన అవసరాలు, సమస్యలను తెలుసుకొని పరిష్కారం మీద చర్చించి అధికారులను పరిష్కరించాల్సిందిగా కోరారు. అదేవిదంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములై మీ సమస్య లను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజాసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా అధికారులు చొరవ చూపాలని, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి,తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్ నిమ్మల నాగ భవాని,ఎంపీడీవో సత్యనారాయణ,గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండి అశోక్,హౌసింగ్ ఏఈ ప్రవీణ్,మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి,మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్,మండల అధ్యక్షులు చిట్టే వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ మధు,నెక్కొండ ఏఎంసి మార్కెట్ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి,ఎండి రసూల్, వార్డు మెంబర్లు యాకాంబరం, శ్రీనివాస్,గార్లపాటి శిరీష,గోనె శిరీష,చీర బోయిన కుమార్ .కిషన్,పత్తేం వెంకన్న,నక్క సతీష్,వినోద, జ్యోతి,మౌనిక,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు జిల్లా ఎస్పీ ఆహ్వానించిన

### బాదం ప్రవీణ్ , కమిటీ సభ్యులు



**ములుగు బ్యూరో,ఏప్రిల్02(జనం సాక్షి):**-డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం రోజున ములుగు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలకు బాదం ప్రవీణ్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎస్పి కి అంబేద్కర్ జయంతి సంబంధిత పోస్టర్లు అందజేసి, పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కమిటీ తరపున ఎస్పి ని ఏప్రిల్ 14, 2026 సాయంత్రం 4 గంటలకు ఏటూరునాగారం వై జంక్షన్లో నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలుకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు ఆహ్వానం ఇచ్చారు. ఎస్పి కమిటీ సభ్యులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, డా. అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం,విద్యా ప్రాధాన్యత వంటి అంబేద్కర్ ఆదర్శాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఉందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు,బహుమతుల పంపిణీ,ప్రసంగాలు తదితర వేడుకలు ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ 14,15,16 తేదీల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య, కార్యదర్శి వేంపల్లి శంకర్,కోశాధికారి పరికి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామ సభ

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**::ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం కిష్టంపేట, తాండూర్ గ్రామపంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలకు అధికారులతో కలిసి హాజరై 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారుల ద్వారా చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపల్ కార్పొరేషన్ లోని డివిజన్లు, మున్సిపాలిటీలలోని వార్డులలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని, ఈ పథకాల ప్రగతి వివరాలను ప్రజలకు వివరించి పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలు, వార్డు సభల ద్వారా ఆయా ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార రంగాలలో ప్రోత్సాహం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు పథకాల లబ్దిదారులు తమ అనుభవాలు, అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యుత్, పంచాయతీ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం



**జనగామ ప్రతినిధి,ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా, జనగామ మండలం, చౌడారం గ్రామంలో ఈ రోజు గ్రామసభ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఙజజ) అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళా భవన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు 4 నెలలు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించి, గ్రామ సమస్యలను గుర్తించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఉపయోగపడే సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల పేద ప్రజలకు ఉపశమనం కలిగిందని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌తో పాటు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి ?22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, సన్నాలకు ?500 బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఈ ఏడాది నుంచి కొత్తగా కుటుంబ భీమా పథకాన్ని ప్రవేశపెట్టి, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ?5 లక్షల భీమా వర్తించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ల పద్మ భార్గవ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,దూడల సిద్దయ్య గౌడ్, ఉప సర్పంచ్ యాసారపు ప్రవీణ్, వార్డు మెంబర్లు దూడల నాగయ్య గౌడ్, కాసాని సరిత రాజేందర్, మునిగే జగదీశ్వరి కళ్యాణ్ ,మునిగే మాధవి పరశురాములు ,కర్ల సిరన్ రెడ్డి, వై కృష్ణంరాజు, గాజుల లచ్చయ్య,వై రామచంద్రశీ ,బిక్షపతి ఎం అమృత రావు, భవాని, విజయ, శోభా, పద్మ, సంపూర్ణ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులను గాలికుంటు వ్యాధి నుండి సంరక్షించుకోవాలి సోమనపల్లి గ్రామ సర్పంచి : రమ ఉమా దేవేందర్



టేకుమట్ల మార్చి 31 జనంసాక్షి(గ్రామంలోని రైతులు అందరు పశువులను గాలికుంటు వ్యాధుల నుండి సంరక్షించుకోవాలని సోమనపల్లి గ్రామ సర్పంచి రామ ఉమా దేవేందర్ అన్నారు టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రమ ఉమా దేవేందర్ పాల్గొని గ్రామ ప్రజలందరూ తప్పకుండా మూడు నెలల దాటిన పశువులన్నిటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని కోరారు ఈ గాలికుంటు నివారణ టీకాలు వేయించుకున్నట్లయితే రాబోయే వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారించుకోవచ్చునని తెలిపారు పశువులను ప్రతిరోజు క్లుప్తంగా పరిశీలించి వ్యాధుల బారిన పడిన పశువులను తక్షణమే గుర్తించి సంబంధిత పశువైద్యులచే చికిత్స చేయించుకోవాలని అన్నారు, గ్రామంలో ఉన్న 65 తెల్ల పశువులకు 38 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రం పశువైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు మోటం వివేక్ కుమార్ టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉప కేంద్రం పశు సంపద సహాయకులు దాసరి శంకర్,లి గోపాలమిత్రలు కుమార్, రాజేందర్, పశు మిత్ర వనిత పాడి రైతులు చిక్కుల్ల చుక్కయ్య చిక్కుల్ల సదయ్య బుచ్చయ్య రాజేందర్ రాయమల్లు చిన్న రాజయ్య రఘునయ్య పశుపోషకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 2, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే రడగంబాల బస్తీ కేంద్రంగా నిర్వహిస్తున్న బాయిజమ్మ సాయి సనాతన ధర్మ ప్రచార ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ జన్మదినం సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని వ్యవస్థాపకులు డాక్టర్ శంకర్ – రాజేశ్వరి తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతుందని, ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వంద పడకల ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అన్నదానం చేస్తున్నామన్నారు. పేదలకు దుప్పట్ల పంపిణీ, స్వెట్టర్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తు, ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగంగానే ప్రతి సంవత్సరం కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుమన్నారు. ఈ ఏడాది వేసవి వచ్చిన నేపథ్యంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కన్నాల పంచముఖ శివాంజనేయ విగ్రహం వద్ద వరుసగా ఆరవ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి, మేనేజర్ బొద్దున సతీష్, సేవకులు పోతరాజుల తిరుపతి, త్రవిద్య,శ్రవిద్య, త్రయాక్షర్, బి మహర్షిత్, బి శ్రీహర్షిత్ బిందు, శ్రావణి, శ్రీనిధి, అనిల్ అర్చకులు పడిగల వేణుగోపాల్ శర్మ హనుమాన్ భక్తులు, ప్రయాణికులు, బాటసారులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** :వేసవి కాలం సమీపిస్తున్నందున ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలో అమృత్ 2.0 పనుల పురోగతిని ఆకస్మికంగా సందర్శించి పట్టణంలోని పలు ప్రాంతాలలో జరుగుతున్న త్రాగునీటి సరఫరా, పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం అయినందున ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ డి.ఈ.ఈ. ను ఆదేశించారు. పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించడమే అమృత్ 2.0 లక్ష్యమని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సమయపాలనతో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు



**మల్హర్, ఏప్రిల్ 02(జనంసాక్షి)** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా గురువారం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించారు. రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండారి నర్సింగం, మేకల రాజయ్య యాదవ్, కొండ రాజమ్మ, గడ్డం క్రాంతి, బండి స్వామి, చంద్రగిరి సంపత్, ఉప సర్పంచులు బొబ్బిలి రాజు, తాళ్ల రవీందర్, లకావత్ సవేందర్, బడితల కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తీర్రి అశోక్, ఇందారపు చంద్రయ్య, సారయ్య,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**చిట్యాల, ఏప్రిల్ 02( జనం సాక్షి)**:మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, గురువారం చిట్యాల గ్రామపంచాయతీ 4 వార్డ్ మెంబర్ తౌటం నవీన్ సబ్ స్టేషన్ లో ఏడిఈ సుందర్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి ఆదేశానుసారం , గ్రామపంచాయతీ పరిధిలోని విద్యుత్ సమస్యలపైన గ్రామపంచాయతీ పాలకవర్గం, 4వ వార్డు సభ్యుడు తౌటం నవీన్ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని నూతన విద్యుత్ స్తంభాలు, కరెంట్ తీగలు, ఏర్పాటు చేయాలని , సమస్యలపై దృష్టి సారించి త్వరిత గతిన ఏర్పాటు చేయాలని కోరగా, అధికారి సానుకులంగా స్పందించినట్లు నవీన్ తెలిపారు .

# చైర్మెన్ ఎన్నిక సజావుగా జరిగేనా?

ఒకరు, బిఆర్ఎస్ 10, సిపిఐ 4 స్థానాల్లో విజయం సాధించాయి. పొత్తులో భాగంగా బిఆర్ఎస్ సిపిఐ 14 స్థానాలతో చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులకు పూర్తి మెజార్టీ ఉంది.

**ఎన్నిక వాయిదా పడ్డ తీరు ఇలా...**

పదమూడవ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాలతో ఫిబ్రవరి 16 వ తేదీన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మెన్ల ఎన్నిక జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ రోజున ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ అభ్యర్థిని కోలుకొని కేవలం 8 స్థానాలతో చైర్మెన్ పీఠం కైవసం చేసుకోవడానికి 14 స్థానాల్లో మెజారిటీతో ఉన్న బిఆర్ఎస్ సిపిఐ కూటమి కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసి తమవైపు లాక్కోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారనే బిఆర్ఎస్ సిపిఐ నాయకులు ఆరోపణలు చేయడం, గెలిచిన అభ్యర్థులు సమయానికి కౌన్సిల్ హాల్ కు రాకపోవడంతో ఎన్నికల అధికారులు ఎన్నికను మరుసటి రోజుకు వాయిదా వేశారు. ఆ తర్వాత కౌన్సిల్ హాల్ కు సరైన సమయంలో కాంగ్రెస్, కూటమి కౌన్సిలర్లు హాలులోకి రావడం ప్రమాణ స్వీకారం చేయడం సజావుగా జరిగిన చైర్మెన్ ఎన్నిక విషయంలో కూటమి కౌన్సిలర్లపై కాంగ్రెస్ కౌన్సిలర్లు దౌర్జన్యం చేశారనే ఆరోపణలు సైతం వినపడ్డాయి. కౌన్సిల్ హాల్ లో ఉన్న మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణ హాల్ లో నుండి బయటకు వచ్చిన వెంటనే మళ్ళీ ఎన్నికల అధికారులు మరోసారి ఎన్నికను వాయిదావేశారు.

**4వ తేదీన చైర్మెన్ ఎన్నికలకు నోటిఫికేషన్...**

ఇప్పటికే రెండు సార్లు చైర్మన్ల ఎన్నిక వాయిదా పడటంతో బిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్లు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. హై కోర్టు నాలుగు వారాల్లో ఎన్నిక నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో 4 తేదీన ఎన్నికల అధికారులు ముహూర్తం ఖరారు చేశారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను చేస్తున్నారు. చైర్మెన్ ఎన్నిక జరిగే రోజున పోలీసులు భారీ ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. దీంతో మరోసారి ఎన్నిక వాయిదా పడేలా ఉందా అనే సందేహం ప్రజల్లో కలుగుతుంది. ఇదే జరిగితే 14 మంది కౌన్సిలర్లు ఉన్న బిఆర్ఎస్ సిపిఐ కూటమికి కాకుండా కేవలం 8 మంది ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎలా పీఠం దక్కించుకుంటారని ప్రజల్లో కాంగ్రెస్ పై విమర్శలు తలెత్తేలా ఉండటం గమనార్హం.

## పేదల జీవితాలలో కాంతి వెలుగులు

ద్వారా గ్రూపులుగా ఏర్పడి, ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాలు స్థాపించాలని, మహిళా సంఘాల సభ్యులకు కుట్టు మిషన్ల శిక్షణ, స్వయం ఉపాధి కోర్సులను,కంప్యూటర్ కోర్సులు కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం వెంకటేపూర్ మండలానికి చెందిన 31 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు వెంకటాపూర్ గ్రామంలో శెట్టి జయ సదానందం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి హాజరయ్యారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ అంచనా విలువ రూ.లు 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణము పనులకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ సుగుణ, ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సభలు

**బిఆర్‌యస్ జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్**



**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం దాని నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే గ్రామసభల పేరుతో కొత్త నాటకానికి తెరలేపిందని బి ఆర్ యస్ జనగామ పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ అన్నారు..ప్రజల నుండి పలుమార్లు దరఖాస్తులు తీసుకోవడం తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని ఉల్లెంగుల సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆ ఆలయంలో ప్రతి పౌర్ణమికి హోమంతోపాటు అన్నదాన వితరణ




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** పది సంవత్సరాల నుండి ఆ ఆలయం లో ప్రతి పౌర్ణమికి ఓం హోమం జరపడంతో పాటు ఆలయానికి వచ్చిన భక్తుల కు దేవాలయం నిర్వాహకులు దాతల సహాయంతో అన్న వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గురువారం నాడు మంచిర్యాల జిల్లాలోని సిసిసి రాంనగర్ లోని శ్రీ శ్రీ శ్రీ ఆది పరాశక్తి భువనేశ్వరి మాత ఆలయంలో వివేకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌర్ణమిని పురస్కరించుకొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వివేక నంద మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ప్రతి పౌర్ణమికి హోమం, పల్లకి సేవ, హోమం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అన్నదాన వితరణ కార్యక్రమానికి అన్నదాత "మేర్గు సారయ్య - విజయ" సహకరించారని తెలిపారు. వివేకిత ఫౌండేషన్ వ్యవస్థాప కులు, ఆర్గనైజర్స్ పాల్గొన్నారు.

## చిట్యాలలో గ్రామ సభ



చిట్యాల, ఏప్రిల్ 02( జనం సాక్షి ): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ప్రజా పాలన లో భాగంగా సర్పంచ్ తౌటం లక్ష్మీ అధ్యక్షన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ పిల్లలకు మధ్యాహ్న భోజనం, అందరి పిల్లలకు బ్రేక్ ఫాస్ట్, ఇందిరమ్మ ఇల్లులు, కరెంటు సమస్యలు, వారాంతపు సంత, రోడ్డు భద్రత, లైబ్రరీ ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీ భవనం ఏర్పాటు, రాబోయే వర్షకాలం నాటికి సేంద్రియ ఎరువులు వేసి పండించే పంటలపై అవగాహన, ఎండాకాలం అయినందున మంచినీటి సమస్య రాకుండా చూసుకోవాలని, కొత్త ఇల్లు కట్టుకున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని, గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలోఐసిడి ఎస్ సూపర్వైజర్ జయ సుధా, కరెంటు ఏడిఈ సుందర్ కుమార్ , ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ , వార్డ్ మెంబర్స్,కార్యదర్శి రవికుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పారాక్వాట్ గడ్డిమందు నిషేధం

**మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్.**



**గూడూరు, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ గడ్డిమందుపై నిషేధం విధించిందని మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్ తెలిపారు. గురువారం గూడూరు మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఫర్టిలైజర్స్ షాపు యజమానులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. ఈసందర్బంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ పారాక్యాట్ గడ్డి మందు నిషేధం మార్చి 31,2026 నుండి అమల్లోకి వచ్చిందని, పారాక్వాట్ అధిక విషతత్వం కలిగిన రసాయనం కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ చర్యలు చేపట్టబడినవని తెలిపారు. నిషేధ కాలంలో విక్రయం, నిల్వ,వినియోగం పూర్తిగా నిషేధించబడినదని,మండలంలోని డీలర్లు,డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలెనని తెలిపారు.

## బమ్మెరలో నిలిచిన అభివృద్ధి పనులను పరిశీలించిన అధికారులు

**పాలకుర్తి, ఏప్రిల్ 02(జనంసాక్షి)** మండలంలోని బమ్మెర పోతన స్మారక మందిరంలో అభివృద్ధి పనులు నత్తకు నడక నేర్పిస్తున్నాయి. గత ప్రభుత్వం హాయాంలో మంజూరై కొనసాగుతున్న మి నీ స్టేడియం, పోతన స్మారక మందిరం పనులు ముందుకు సాగక వెక్కిరిస్తున్నాయి. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం అధికారుల బృందం బమ్మెర ను సందర్శించింది. ఆర్ అండ్ బి డీఈఈ ఎన్. సతీష్ కుమార్ తో పాటు క్షేత్ర కన్సల్టెంట్లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట బృందం శంకర్, మాధవ్ లు బమ్మెర గ్రామానికి చేరుకొని పోతన స్మారకంలో చేసిన పనులు, చేయాల్సిన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిలిచిన పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అధికారుల బృందం తెలిపారు.



## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్**



**నడికూడ, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** గ్రామంలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని నడికూడ మండలం రాయపర్తి గ్రామ సర్పంచ్ తంగెళ్ల రాజా జగత్ ప్రకాష్ అన్నారు. గురువారం రోజున ప్రజల సమస్యల పరిష్కారం గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం రాయపర్తి గ్రామ పంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ నడికుడ మండల ఎంపిఓ మార్గవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల సంఖ్య తదితర అంశాలపై గ్రామస్తులకు వివరించారు. మండలంలోనే రాయపర్తి గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అగ్ర స్థానంలో నిలిచిందని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామంలో సిసి రోడ్లకు అత్యధిక నిధులు వెచ్చించామని తెలిపారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల కోసం ఎదురు చూసేవారని, నేడు ప్రజా ప్రభుత్వంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్ల కోరకు ఎవరికీ డబ్బులు ఇవ్వరాదని అర్హులైన లబ్ధిదారులకు నేరుగా గ్రామపంచాయతీ అందజేస్తుందని తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెలుమల్ల సురేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి రఘు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే గ్రామ సభల లక్ష్యం

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా గ్రామీణ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించడం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు విస్తృతంగా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. గ్రామసభలను ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించి సమస్యలను చర్చించి పరిష్కరించాలని సూచించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, త్వరలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు బాధ్యతతో పని చేసి ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ్ భీంరెడ్డి, రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉర్సు చెరువులో రూ.15 కోట్ల ఎస్టీపీ వృథా అవుతుందా?

- పూ్యరిఫైడ్ వాటర్ తో చెరువు నింపాల్సిన లక్ష్యం నీరు గారు పోతుందా?
- చెరువు మొత్తానికి గండి కొడుతున్న దుండగులు
- కబ్జాదారుల కుట్రలతో దిగువకు నీళ్లు!...
- అధికారులు, ప్రజా పతినిధులు పట్టించుకోవాలంటున్న ప్రజలు



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనం సాక్షి) :** నగర అభివృద్ధి పేరుతో ప్రజాధనం ఎలా దుర్వినియోగం అవుతోందో చెప్పడానికి వరంగల్‌లోని ఉర్సు చెరువు (రంగసముద్రం) వద్ద నిర్మించిన 'మురుగునీటి శుద్ధి కేంద్రం' (ఎస్ టి పి) ఒక సజీవ సాక్ష్యంగా మారినట్లు తెలుస్తుంది. చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చి, పర్యావరణాన్ని కాపాడతామంటూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి డబ్ల్యు ఎం సి) రూ. 15 కోట్లతో 5 ఎం ఎల్ డి సామర్థ్యం గల ఎస్టీపీని నిర్మించింది. కానీ, ఈ భారీ ప్రాజెక్టు ఇప్పుడు భూమాఫియా చేతిలో కీలుబొమ్మగా మారి, కోట్ల రూపాయల ప్రజాధనం అక్షరాలా కాలువ పాలవుతుందని అనుమానం కలుగుతుంది.నెలనెలా రూ. 8 లక్షల ప్రజాధనం వృథా అవుతుందా అనే అనుమానం కలక మానదు. ఈ 5 ఎం ఎల్ డి సామర్థ్యం గల ఎస్టీపీ ప్లాంట్‌ను నడపడానికి నెలకు సుమారు 67,500 నుంచి 97,500 యూనిట్ల కరెంటు ఖర్చవుతోంది. విద్యుత్ బిల్లుల రూపంలోనే నెలకు రూ. 4 లక్షల నుంచి రూ. 5.5 లక్షల వరకు ప్రజాధనం ఖర్చవుతోంది. సిబ్బంది జీతాలు, రసాయనాలు, నిర్వహణ ఖర్చులు కలుపుకుంటే నెలకు రూ. 6 లక్షల నుంచి రూ. 8.5 లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇంత భారీ ఖర్చుతో మురుగునీటిని శుద్ధి చేసి చెరువులో నిల్వ చేయాల్సింది పోయి, రాత్రికి రాత్రే ఆ నీటినంతా ఉద్దేశపూర్వకంగా కిందికి పారబోస్తున్నారు.అపరిచిత వ్యక్తుల విధ్వంసం, అధికారుల నిర్లక్ష్యం లక్షలు ఖర్చుపెట్టి మురుగునీటిని శుద్ధి చేస్తున్నది చెరువులో నిల్వ ఉంచడానికా? లేక దిగువన ఉన్న ప్రైవేట్ భూములను ముంచడానికా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న. కొందరు అపరిచిత వ్యక్తులు, భూకబ్జాదారులు ఉద్దేశపూర్వకంగా చెరువు మత్తడికి గండి కొట్టడం, రాత్రికి రాత్రే భారీ ఇనుప తూము వాల్వ్‌ను తెరవడం చేస్తున్నారు. దీనివల్ల ఎస్టీపీ నుంచి వస్తున్న లక్షలాది లీటర్ల నీరు చెరువులో నిలవకుండా నేరుగా దిగువన ఉన్న ప్రైవేట్ పట్టా భూముల్లోకి వరదలా పోతోంది.కబ్జాదారుల అసలు కుట్ర ఇదే.. కబ్జాదారుల పక్కా స్కెచ్.. మత్తడికి గండి, తూములకు చిల్లు పెట్టడం వల్ల చెరువులో నీరు ఉంటే కబ్జా చేయడం కష్టమని భావించిన కొందరు బడాబాబులు.. ఇలా ఉద్దేశపూర్వకంగా నీటిని కిందకు వదిలేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువును ఎండగట్టి ఆ స్థలాన్ని ప్లాట్లుగా మార్చాలన్నది వారి వ్యూహంగా కనిపిస్తోంది. ఒకపక్క ఎస్టీపీ పేరుతో ప్రతి నెలా లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నా, మరోపక్క రైతుల భూములు ముంపునకు గురవుతున్నా.. జీడబ్ల్యూఎంసీ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తుండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, ధ్వంసమైన మత్తడిని బాగుచేయాలని, తూమును మూసివేసి పోలీసు భద్రత కల్పించాలని, అలాగే వృథా అవుతున్న ప్రజాధనంపై విచారణ జరపాలని స్థానికులు, బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ సభలతో సమస్యలు పరిష్కారం

- మందమర్రి తహసిల్దార్ సతీష్



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 02(జనంసాక్షి):** గ్రామ సభలతో గ్రామాల్లో తలెత్తిన సమస్యలు పరిష్కారం అవుతాయని మందమర్రి తహసిల్దార్ సతీష్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పులిమడుగు గ్రామంలో అధికారులు గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న సమస్య పరిష్కారానికి సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు చొరవచూపాలని అదేశించారు. అంతకు ముందు పంచాయతీ సెక్రటరీ అసంపల్లి సురేష్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో చేసిన పనులను క్లుప్తంగా వివరించారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, కళ్యాణ లక్ష్మి పథకాల కోసం గ్రామ పంచాయతీ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భుక్య బుజ్జి, ఉప సర్పంచ్ బానోత్ గట్టు, విద్యుత్ ఎఈ శ్రీనివాస్, సబ్ సెంటర్ వైద్యులు డా. తేజ, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రాజంపేట గ్రామ సభలో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 2(జనంసాక్షి) :** ?ఆసిఫాబాద్ మండలంలోని రాజంపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ బుర్స పోచయ్య గారి అధ్యక్షతన నిర్వహించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుద్ధ్యం, మౌలిక వసతుల మెరుగుదల మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, వార్డ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో మంత్రి జూపల్లి పర్యటన

**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు రేపు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పర్యటించనున్నరు. మధ్యాహ్నం 2:15 గంటలకు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి చేరుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.సాయంత్రం 4:00 గంటలకు నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయానికి చేరుకుని, సీఎం పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షిస్తారు.



## మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 317వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తురుష్క సైనికులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేశారని, రాజ్యాధికార సాధనపై ప్రజలలో చైతన్యం కలిగించారని, బానిస ప్రజల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. మహనీయుల చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చడం ద్వారా భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా శాఖల అధికారులు, బి సి సమాజ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఎన్. శ్రీనివాస్, బి. సి. సంఘాల ప్రతినిధి కె.లచ్చన్న, గౌడ సంఘం రాష్ట్ర ప్రతినిధి ముఖేష్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభకు ప్రజల స్పందన కరువు



**కౌటాల ఎప్రిల్ 02 (జనం సాక్షి) :** ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99రోజుల పాటు గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు .కౌటాల మండలంలో గురువారం రోజున అన్ని గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించారు. అధికారుల లోపమా,ప్రజలకు అవగాహన లోపమో గ్రామ సభలో ప్రజల నుండి పెద్దగా స్పందన లేకుండా పోయింది.. నాయకులు, వివిధ శాఖల అధికారులు మాత్రమే రావడంతో ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి.ఒకప్పుడు గ్రామ సభ అనగానే పనులు సైతం వదిలి పెట్టీ వచ్చేవారు.గ్రామ సభకు వచ్చిన వారిలో కొంత మంది నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో 99రోజుల పాటు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు చేపట్టారన్న విషయం కూడా ప్రజలకు తెలియదంటూ విమర్శలు చేశారు. గ్రామ సభలు నిర్వహించడం వరకు బాగానే ఉన్న ప్రజల సమస్యలు పట్టించుకోక పోవడం వల్లనే గ్రామ సభలకు ప్రజలు రావడం లేదని అన్నారు.ముత్తంపేట్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అర్హులైన లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని కమిటీ సభ్యులు మోసం చేశారని గొడవ కు దిగారు. కరెంట్ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ వారికి చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. చిన్న గాలి వచ్చిన కరెంట్ కట్ చేస్తున్నారని విమర్శలు చేశారు. గ్రామ సభకు వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలని కొందరు ఆరోపణలు చేశారు.

## 19న శ్రీరాంపూర్లో ఉద్యోగ క్రీడాకారులు కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**వాల్ పోస్టర్ బ్రోచర్ విడుదల చేసిన సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి**



**శ్రీరాంపూర్ (జనంసాక్షి) :** శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్బులో ఈ నెల 19న ఆదివారం ఉద్యోగ క్రీడాకారులు, కళాకారులు, అధికారుల మాహా ఆత్మీయ సమ్మేళణం నిర్వహించనున్నారు.గురువారం జీఎం కోఆర్డినేటర్ టీ శ్రీనివాస్,ఆత్మీయ సమ్మేళనం కో ఆర్డినేటర్ గూడూరి యాదిరెడ్డి,రిటైర్డ్ డీవైజీఎం టీపీఏ ప్రేమ్ కుమార్,సీనియర్ క్రీడా కారుడు గోవర్ధన్ రెడ్డి,సంపత్ కుమార్ లు హైదరాబాద్లో సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి తో కలిసి ఆత్మీయ సమ్మేళణం వాల్ పోస్టర్ బ్రోచర్ను విడుదల చేశారు.ఈ సమ్మేళణానికి శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారని,సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు.క్రీడాకారులు,రిటైర్డ్ క్రీడాకారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్,కోఆర్డినేటర్లు పాల్గొంటారన్నారు.కమిటీ కన్వీనర్ జీ ఆదిరెడ్డి,కమిటి సభ్యులు మాట్లాడుతు సింగరేణిలో మొట్టమొదటి సారిగా ఉద్యోగ క్రీడా కరులు,అధికారుల సమ్మిళిత మహా ససమ్మేళణం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ మహా సమ్మేళణలో క్రీడా కారులు,అధికారులు,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శ్యాంసుందర్,నల్ల లింగయ్య పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ (సెక్స్ డిటేరమినేషన్ ), లింగ ఎంపిక (సెక్స్ సెలక్షన్) వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నితికా పంత్ స్పష్టం చేశారు. ఈ మేరకు పి సి పి ఎన్ డి టీ యాక్ట్ , 1994 ను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని తెలిపారు.గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని, ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్‌తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలని హెచ్చరించారు.